తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
ఆదివారం
21 ఏప్రిల్ 2024
పేజీలు : 08





# తొక్కుకుంటూ వచ్చాం..

## టచ్ చేస్తే బట్టలు ఊడదీసి కొడుతాం

**ఏడుపాయ దుర్గమ్మ సాక్షిగా పంద్రాగస్టులోపు రెండు లక్షల రైతు రుణమాఫీ చేస్తాం**

**మాజీ సీఎం కేసీఆర్‌కు సీఎం రేవంత్ రెడ్డి స్ట్రాంగ్ వార్నింగ్**



మెదక్ బ్యూరో ఏప్రిల్ 20 (జనం సాక్షి)
మెతుకు సీమ గడ్డ పై మాజీ సీఎం కేసీఆర్‌కు సీఎం రేవంత్ రెడ్డి స్ట్రాంగ్ వార్నింగ్ఇచ్చారు. ఇక్కడి వరకు ఊరికే రాలేదు తొక్కు కుంటు వచ్చాం.. మా ఎమ్మెల్యేలను టచ్ చేస్తే బట్టలు ఊడదీసి రోడ్డు పై తరిమేస్తామని రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి హెచ్చరించారు. మెదక్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి నీలం మధు నామినేషన్‌కు మద్దతుకు వచ్చిన సీఎం రేవంత్ రెడ్డి మెదక్‌లోని రాందాస్ చౌరస్తా వద్ద శనివారం నిర్వహించిన కార్నర్ మీటింగ్‌లో అభ్యర్థి నీలం మధుతో పాటు మంత్రులు దామోదర్ రాజనర్సింహా, కొండ సురేఖ, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ హాజరయ్యారు.

మెయిన్‌లో

## అక్రమార్కులను

# వదిలిపెట్టను

- అధికారులు నా మాట వినడం లేదు
- అసైన్డ్, భూదాన్ భూముల రిజిస్ట్రేషన్
- బాలానగర్ సర్వేనెంబర్118లో కాలువనే మాయం చేసిన కబ్జాదారులు
- జూన్ 4 తర్వాత సత్యాగ్రహ దీక్ష చేస్తా
- జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుడ్ రెడ్డి



బాలానగర్ ఏప్రిల్ 20 (జనం సాక్షి)
గత ప్రభుత్వ హాయంలో భూకబ్జాదారులు, అక్రమార్కులు అధికారుల అండదండలతో ఇష్టానుసారంగా ప్రభుత్వ భూములను స్వాహా చేశారని కబ్జాకు గురైన ప్రభుత్వ భూమిని గుర్తించి సర్వే నిర్వహించి భూ కబ్జాదారులపై చర్యలు తీసుకునే వరకు వదిలే ప్రసక్తే లేదని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి అన్నారు. బాలానగర్ మండల కేంద్రంలోని సర్వే నెంబర్ 118లో ఏకంగా కాలువనే మాయం చేసి 12 ఫీట్ల ఎత్తు మట్టి పోసి కొత్త కాల్వను ఏర్పాటు చేసి వెంచర్‌గా మార్చారని ఆయన ఆరోపించారు. 4లో..



### రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేసి తల్లి సోనియమ్మ

# రుణం తీర్చుకుందాం..!

- మంత్రి జూపల్లి కృష్ణారావు
- మామిడి చెట్టు ఎక్కి చిన్నప్పటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్న మంత్రి
- తెలంగాణ రాష్ట్ర ఎన్నికల ఫలితాలే కేంద్రంలో రావాలి

వీపనగండ్ల, ఏప్రిల్ 20 (జనం సాక్షి)
తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక పురావస్తు సాంస్కృతిక మంత్రి జూపల్లి కృష్ణారావు పార్లమెంటు ఎన్నికలలో భాగంగా కాంగ్రెస్ కార్యకర్తల ఇష్ట గోష్టి చర్చలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత ఎన్నికల హామీలు ఇచ్చిన మాట ప్రకారం మహిళలకు ఉచిత రవాణా సౌకర్యం కల్పించామని తెలిపారు. ఎన్నికల తర్వాత ఇందిరమ్మ ఇళ్ల ఎంపిక 4లో..

**రేవంత్ నా భాగోతం ఏందో నీ భాగోతం ఏందో..**

## పాలమూరు చౌరస్తాలో

# తెల్చుకుందాం..!

- ఓటుకు నోటు కేసులో అడ్డంగా దొరికిన దొంగవు నువ్వు నీ స్థాయి ఏంటో తెలుసుకో
- నా కుటుంబ నేపథ్యం గురించి మాట్లాడే అర్హత నీకు లేదు
- రేవంత్ నోరు అదుపులో పెట్టుకో ఖబర్దార్ అంటూ ముఖ్యమంత్రిపై మండిపడ్డ డీకే అరుణ



మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)
రేవంత్ రెడ్డి నా బాగోతం ఏందో..నీ భాగోతం ఏందో పాలమూరు చౌరస్తాలో తేల్చుకుందాం రండి అంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మహబూబ్ నగర్ బిజెపి ఎంపీ అభ్యర్థి డీకే అరుణ సవాల్ చేశారు. శనివారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ నా జాతి, నా రంగు గురించి మాట్లాడతావా ఒక ఆడబిడ్డను ముఖ్యమంత్రి స్థాయిలో ఉండి ఇలా మాట్లాడడం సిగ్గుచేటు అని 4లో..





## ఎమ్మార్సీ స్టాఫ్ ఆధ్వర్యంలో ఎంఈఓ కొండారెడ్డిపదవి విరమణ సన్మానం

మల్దకల్ ఏప్రిల్ 20 (జనం సాక్షి)

మండల కేంద్రంలోని ఎమ్మార్సీ భవనంలో శనివారం మండల విద్యాధికారి కొండారెడ్డి పదవి విరమణ సన్మాన కార్యక్రమం జరిగింది. ఈ కారక్రమానికి సన్మాన గ్రహీత కొండారెడ్డి, ముఖ్య అతిథులు మల్దకల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు సురేష్, అమరవాయి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు నరేష్ హాజరయ్యారు. ఎంఈఓ కొండారెడ్డి దంపతులకు శాలువా పూలమాలతో ఘనంగా సత్కరించారు .ఈ కార్యక్రమంలో ఎంఆర్సి స్టాఫ్ సీసీఓ విజయకుమార్, ఎంఐఎస్ వెంకటేష్, సిఆర్పి పద్మమ్మ, పరమన్న తదితరులు పాల్గొన్నారు.

# సుస్థిర పాలన అందించిన బిజెపిని గెలిపిద్దాం

## బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు రామన్న వెంకటేశ్వర రెడ్డి

వనపర్తి బ్యూరో ఏప్రిల్ 20 (జనం సాక్షి)

కేంద్రంలో సుస్థిర పాలన అందించిన నరేంద్ర మోడీ బిజెపి ప్రభుత్వాన్ని మళ్లీ ఆశీర్వదించాలని వనపర్తి జిల్లా ఉపాధ్యక్షులు గోపాల్పేట మండల ఇన్చార్జి రామన్న గారి వెంకటేశ్వర్ రెడ్డి ప్రజలను కోరారు. శనివారం నాడు గోపాల్పేట మండల కేంద్రంలో నాగర్ కర్నూల్ పార్లమెంటరీ అభ్యర్థి భరత్ ప్రసాద్ ను ఆశీర్వదించాలని బిజెపి మండల అధ్యక్షుడు తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా రామన్న గారి వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి జరగాలంటే ఒక బీజేపీ ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందని నరేంద్ర



మోడీ ప్రవేశపెట్టిన పలు అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజలకు చేరుతున్నాయని ఆయన అన్నారు. భారతదేశం సుభిక్షంగా సురక్షితంగా ఉండాలంటే మళ్ళీ నరేంద్ర మోడీ ప్రధానమంత్రి కావాలని ఆయన ప్రజలను కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చకపోవడం రైతులకు రుణమాఫీ చేస్తామని గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం నేటికీ ఇచ్చిన హామీలను నెరవేర్చకపోవడం దురదృష్టకరమని ఆయన విమర్శించారు. ఆరు గ్యారెంటీల పేరుతో ప్రజలను మోసం చేసి గద్దెనెక్కిందని ఆయన దుయ్యబట్టారు ప్రపంచ దేశాల్లో నరేంద్ర మోడీకి ఆధార ఆధార అభిమానాలు వెలువెత్తుతున్నాయని దేశ కీర్తి ప్రతిష్టలు ప్రపంచ నలుమూలలకు వ్యాప్తి చెందిందని కొనియాడారు. నేడు నేడు భారతదేశ ఆర్థిక వ్యవస్థ బలపడిందని అన్నారు. కరోనాకాలం నుంచి నేటి వరకు ప్రజలకు ఉచిత బియ్యాన్ని పంపిణీ చేస్తున్నారని గుర్తు చేశారు. నాగర్కర్నూల్ పార్లమెంటరీ అభ్యర్థి భరత్ ప్రసాద్ ఓటు వేసి ఆశీర్వదించాలని ఈ సందర్భంగా ఆయన ప్రజలను కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో మాజీ బిజెపి మండల అధ్యక్షుడు అరవింద్ రెడ్డి, కృష్ణ అనురాగ్, శివ, మల్లికార్జున్, నరేందర్ రెడ్డి, బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి అరుణమ్మ ప్రచార కార్యక్రమన్ని విజయవంతం చేయండి

కృష్ణ ఏప్రిల్ 20 (జనం సాక్షి)



మండల కేంద్రంలో 24 న పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి అరుణమ్మ ప్రచార కార్యక్రమన్ని విజయవంతం చేయండి. జాతీయ నాయకులు అమర్ కుమార్ దీక్షిత్ శనివారం తెలిపారు. క్రిష్ణ మండల బీజేపీ కోర్ కమిటి సమావేశం నేడు మండల కేంద్రంలోని వెంకటేశ్వర స్వామి దేవాలయంలో నిర్వహించడం జరిగింది. ముఖ్య ఉద్దేశం బీజేపీ పార్లమెంట్ అభ్యర్థి శ్రీమతి డీకే అరుణమ్మ ఈ నెల 24 న ఉదయం 9 గంటలకు వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ప్రతేక పూజలు చేసి వేద పండితుల ఆశీర్వాదం తీసుకోని మెయిన్ బజార్లో కార్నర్ మీటింగ్ నిర్వహించడం జరుగుతుంది. ఈ సమావేశానికి మండలం లోని అన్ని గ్రామాల బూత్ స్థాయి నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలనీ ఆ దిశగా మండల ముఖ్య నాయకులు గ్రామాలకు వెళ్లి సమన్వయ సమావేశాలు నిర్వహించాలని జాతీయ కౌన్సిల్ సభ్యులు అమర్ కుమార్ దీక్షితులు సూచించారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు సోంశేఖర్ గౌడ్, మజ్జిగ సురేష్ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జి శ్రీనివాసులు, నల్లే నర్సప్ప, దండు రాఘవేంద్ర, నారాయణ బట్ సీనియర్ నాయకులు డీకే కిష్టప్ప, బి.శంక్రప్ప, బాలరాజ్, గుంతలు హన్మంత్రాయ, యంకప్ప గౌడ, కంద్రయ్ తిప్పన్న, మహిళా మోర్చా లక్ష్మి అక్క, శక్తిసింగ్, తదితరులు పాల్గొన్నారు.

## బాబుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన టీవీవీ జిల్లా సమన్వయకర్త బిజ్వార్ మహేష్ గౌడ్

మక్తల్ ఏప్రిల్ 20 (జనం సాక్షి)

జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు 74వ జన్మదినం సందర్భంగా శుక్రవారం రాత్రి హైదరాబాద్ జూబ్లీహిల్స్లోని తన నివాసంలో తెలంగాణ విద్యావంతుల వేదిక ఉమ్మడి పాలమూరు జిల్లా సమన్వయకర్త బిజ్వార్ మహేష్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. శుక్రవారం రాత్రి ఒకరోజు ముందుగానే అభిమానులు తన నివాసంలో కలిసి 74వ పుట్టినరోజు వేడుకలు పురస్కరించుకొని 74 కేజీల కేకును చిన్నారుల సమక్షంలో కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం టిడిపి పార్టీ సీనియర్ నేత, పోలీట్ బ్యూరో సభ్యులు టిడి. జనార్దన్ రూపొందించిన 'మన చంద్రన్న అభివృద్ధి, సంక్షేమ విజనరీ, పుస్తకావిష్కరణలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహేష్ గౌడ్ మాట్లాడుతూ చంద్రబాబు ఒక విజన్ ఉన్న నేత అని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు మొదటి రోజే రైతులకు,మహిళలకు, రుణాలు,పలు




సంక్షేమ పథకాలపై తొలి సంతకం చేశారని గుర్తు చేశారు. రాష్ట్రంలో ఐటీ విప్లవానికి బాటలు వేసి హైదరాబాద్తో పాటు చుట్టుపక్కల ప్రాంతాలను పెట్టుబడులకు, ఐటీ కంపెనీలకు గమ్యస్థానంగా మార్చడంలో గొప్ప విజయం సాధించారన్నారు. చదువుకున్న యువతకు రాష్ట్రంలో దేశ విదేశాల్లో అపారమైన అవకాశాలు పొందడానికి దోహదం చేశారని తెలిపారు. బాబుకు భగవంతుడు ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు ఉండే విధంగా చూడాలని భగవంతుని కోరారు.



## అక్రమంగా నిల్వ ఉంచిన మద్యం పట్టివేత

మఖ్తల్ ఏప్రిల్ 20 (జనంసాక్షి)

టాస్క్ ఫోర్స్ పోలీసుల దాడులలో మక్తల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని భూత్పూర్ గ్రామానికి చెందిన వ్యక్తి ఇంట్లో అక్రమంగా నిల్వ ఉంచిన మద్యాన్ని పట్టుకున్న సంఘటన చోటు చేసుకుంది. ఎస్సై భాగ్యలక్ష్మి రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం పార్లమెంట్ ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున మక్తల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని భూత్పూర్ గ్రామానికి చెందిన చేన్నయ్య గౌడ్ ఇంట్లో అక్రమంగా మద్యం నిల్వ ఉంచినందున టాస్కోర్స్ పోలీసులు పక్కా సమాచారంతో దాడులు నిర్వహించి మద్యం పట్టుకున్నట్లు తెలిపారు. విచారణ అనంతరం మొత్తం 43,75 లీటర్ల లిక్కర్ వాటి విలువ 76,160/-రూపాయలు ఉంటుందని తెలిపారు. మద్యం అక్రమంగా నిల్వ ఉంచిన పెద్ద చెన్నయ్య గౌడ్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ తెలిపారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ప్రజలు ఎవరు అక్రమంగా మద్యం నిల్వ ఉంచరాదని మరియు రవాణా చేయరాదని ఎస్ఐ హెచ్చరించారు. లేనియెడల వాటిని సీజ్ చేసి కేసులు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు.

## 36 మంది విద్యార్థులు గురుకులాలకు ఎంపిక

మల్దకల్ ఏప్రిల్ 20 (జనం సాక్షి)

మండల పరిధిలోని అమరవాయి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కాంప్లెక్స్ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలనుండి 36 మంది విద్యార్థులు గురుకుల పాఠశాలల్లో ఐదవ తరగతిలో ప్రవేశానికి ఎంపికయ్యారు. అమరవాయి పాఠశాలనుండి 16 మంది,నీలిపల్లి పాఠశాల నుండి 13 మంది, పాల్వాయి పాఠశాల నుండి నలుగురు,బూడిదపాడు, పెద్దపల్లి, బిజ్వారం హరిజన చెరి పాఠశాలలనుండి ఒక్కొక్కరు చొప్పున మొత్తం 36 మంది ఎంపికైనట్టు స్కూల్ కాంప్లెక్స్ జిహెచ్ఎం నరేష్ తెలిపారు. ఎంపికయిన విద్యార్థులకు, అయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులకు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు అభినందనలు తెలియజేశారు. విద్యా సంవత్సరం చివరి ఏప్రిల్ 23 వ తేదీన అన్ని పాఠశాలల్లో జరిగే తల్లిదండ్రుల సమావేశానికి పాఠశాలల తల్లి దండ్రులు అందరూ హాజరై విద్యార్థులు ప్రగతి పత్రాలను అందుకొని వారి ప్రగతిని తెలుసుకోవాలని ఆయన తెలిపారు.





## ప్రజల్లో చైతన్యం నింపేందుకు స్వేచ్ఛగా ఓటు వేయడానికి వారిని ప్రోత్సహించాలి

నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):

పార్లమెంటు ఎన్నికల సందర్భంగా ప్రజల్లో చైతన్యం నింపేందుకు, స్వేచ్ఛగా ఓటు వేయడానికి వారిని ప్రోత్సహించేందుకు జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు సాయంత్రం నారాయణపేట రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎస్సై కృష్ణదేవ్ ఆధ్వర్యంలో సమస్యాత్మక గ్రామాలైన అమ్మి రెడ్డి పల్లి, బోయిన్ పల్లి గ్రామాలలో లోకల్ పోలీసులు, కేంద్ర సాయుధ పోలీసు బలగాలు ఐటిబిపి ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై కృష్ణదేవ్ మాట్లాడుతూ... ఎన్నికల సమయంలో ప్రజలను పోలింగ్ ప్రక్రియలో పాల్గొనకుండా నీరుత్సాహపరిచే కొన్ని అసాంఘిక శక్తులను, ఎన్నికల సమయంలో తిరుగుబాటు కార్యకలాపాలు పెరగకుండా ప్రజల్లో విశ్వాసం నింపేందుకు కేంద్ర సాయుధబలగాలచే సమస్యత్మక గ్రామాలలో ఫ్లగ్ మార్చ్ నిర్వహించారు. ఎస్సై తెలిపారు. ఈ కార్యక్రమంలో కేంద్ర సాయుధ పోలీసు బలగాలు, లోకల్ పోలీసులు పాల్గొన్నారు.

# సమస్యలపై పంచాయతీ కార్యదర్శికి వినతి పత్రం సమర్పించిన ఎస్సీ కాలనీ వాసులు



**వీపనగండ్ల, ఏప్రిల్ 20 (జనం సాక్షి)**

వీపనగండ్ల మండల పరిధిలోని పుల్గర్ చర్ల గ్రామంలో ఎస్సీ కాలనీ వెళ్లి సిసి రహదారికి ఒక ప్రక్కకు నిర్మిస్తున్న అక్రమ కట్టడాల వలన వాహనదారులకు ఇబ్బంది అవుతుందని కాలనీవాసులు అంటున్నారు. అదేవిధంగా మిషన్ భగీరథ నీళ్లు సరఫరా చేసినప్పుడు మిషన్ భగీరథ పైపుకు చిన్న మోటర్ లను బిగించి నీళ్లను అక్రమంగా తీసుకుంటున్నారని దీనివలన కింది వాడలో ఉన్న ఎస్సీ కాలనీకి మిషన్ భగీరథ నీళ్లు రావడంలేదని కాలనీవాసులు మరియు మహిళలు పంచాయతీ కార్యదర్శి రాఘవేందర్ రెడ్డికి వినతి పత్రం ఇచ్చామని కాలనీవాసులు అన్నారు. సి.సి రహదారి పక్కన నిర్మిస్తున్న అక్రమ కట్టడాలను వెంటనే నిలిపివేయాలని మరియు మిషన్ భగీరథ పైపుకు మోటార్లను బిగించకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు బాపనపల్లి శశికపూర్, బిజ్జ శ్రీనివాసులు, ఈశ్వరయ్య, తిరుపతయ్య, బోయ నరసింహ, కుమ్మరి మన్యం, ఔజాకారి అనిల్, లక్ష్మి, సరోజ, బిజ్జ చంద్రమ్మ, కురువమ్మ మరియు తదితరులు కాలనీవాసులు పాల్గొన్నారు. సమస్య పైన స్పందించిన పంచాయతీ కార్యదర్శి రెండు మూడు రోజులలో సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చినట్టుగా కాలనీవాసులు తెలిపారు.

# ప్రచార రతాన్ని జెండా ఊపి ప్రారంభించిన పెబ్బేరు ఉమ్మడి మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు



**శ్రీరంగాపూర్ ఏప్రిల్ 20 (జనం సాక్షి)**

పెబ్బేరు ఉమ్మడి మండల కేంద్రంలోని సుభాష్ చౌరస్తా నందు నాగర్కర్నూల్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంటు అభ్యర్థి డాక్టర్ మల్లు రవి గెలుపు లక్ష్యంగా ఉమ్మడి పెబ్బేరు మండలం శ్రీరంగాపురం మరియు నాగర్కర్నూల్ ఇన్చార్జి గంధం రాజశేఖర్ వారితోపాటు జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు గంధం రంజిత్ కుమార్ మరియు శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ నాయకులు బీరం రాజశేఖర్ రెడ్డి జండా ఊపి ప్రారంభించడం జరిగినది. ఇట్టి కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అక్కి శ్రీనివాస్ గౌడ్, నాగర్ కర్నూల్ పార్లమెంటు ఎన్నికల కొల్లాపూర్ ఇన్చార్జి గంధం రాజశేఖర్, జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకుడు గంధం రంజిత్ కుమార్, శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ నాయకుడు బీరం రాజశేఖర్ రెడ్డి, పెబ్బేరు మండలం ఎస్సీ సెల్ కార్యదర్శి ధూపం, సర్వీస్ మండల ఎస్సీ సెల్ ప్రచార కార్యదర్శి డి వెంకటేష్, శ్రీరంగాపూర్ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి ఆశన్న, మలపల్లి మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్, కొంతం దయాకర్ రెడ్డి, ఎద్దుల సతీష్, అడ్డాకుల రాజు, ఎల్లారెడ్డి సత్యనారాయణ, సుధాకర్ గౌడ్, శివ సాయి, శనిమిల రాములు, జగదీశ్వర్ రెడ్డి, బొట్టు శీను, గుండ్రాతి నరసింహ గౌడ్, సాయి, మరియు ఉమ్మడి పెబ్బేరు శ్రీరంగాపురం మండల కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# లింగసానిపల్లి గ్రామంలోని వృద్దులకు రెడ్ క్రాస్ సంచార వైద్య సేవలు



**నాగర్ కర్నూల్ ఆర్సీ ఏప్రిల్20(జనం సాక్షి):**

నాగర్ కర్నూల్ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నాగర్ కర్నూలు జిల్లా శాఖ ఆధ్వ ర్యంలో నేడు పాలేం ప్రాథమిక ఆరోగ్య కేం ద్రం పరిదిలోనీ లింగాసానిపల్లి గ్రామం లోనీ వృద్దులకు సంచార వైద్య సేవలు అందించ డం జరిగింది. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ జిల్లా సెక్రటరీ రమేష్ రెడ్డి మాట్లడుతూ, లింగాసాని పల్లి గ్రామంలోనీ వృద్దులకు నేడు వైద్య శిభిరం నిర్వహించడం జరిగిందని. ఈ క్యాంపులో 60 ఏళ్లకు పైబడిన 54 మంది వృద్దులకు వైద్య సేవలు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వృద్దులందరికి మధుమేహం బిపి. పరీక్షలు నిర్వహించడం జరిగిందినీ తెలిపారు. యూత్ రెడ్ క్రాస్ జిల్లా కన్వీనర్ కుమార్ మట్లాడుతూ, గ్రామంలోని 54 మంది వృద్దులకు హైపర్ టెన్షన్, డయాబెటిక్ మందులు మరియు మల్టీవిటమిన్, కాల్షియం టానికులు, కంటి చుక్కల మందులు అందించడం తో పాటు ఆరోగ్యపరంగా తీసుకోవలసిన పలు జాగ్రత్తలను తెలియజేశారు. ఈ క్యాంపులో జిల్లా యూత్ రెడ్ క్రాస్ జిల్లా కన్వీనర్ కుమార్, వైద్య సిబ్బంది పద్మ , యాదమ్మ , ఆశా కార్యకర్తలు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# తెలుగుదేశం హయాంలో పెద ప్రజలకు సంక్షేమం



**నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):**

తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో పెదప్రజల సంక్షేమం కొరకు నిరంతరం కృషి చేసిన తెలుగుజాతి గర్వించదగ్గ మహోన్నత నాయకుడు చంద్రబాబు అని తెలుగు దేశం పార్టీ రాష్ట్రనాయకులు ఓం ప్రకాష్ ముదిరాజ్ అన్నారు శనివారం చంద్రబాబు నాయుడు జన్మదినం సందర్భ ంగా చిన్న పిల్లల ఆసుపత్రిలో పండ్లు పంపిణి చేశారు. అంతకు ముందు హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు గోపాల్ యాదవ్, యబన్న చౌదరి, పెంటయ్య, భీమన్న తదితరులు పాల్గొన్నారు.



# బిజెపితోనే అభివృద్ధి

**నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):**

గ్రామాల్లో పట్టణాల్లో జరిగిన అభివృద్ధి అంత కేంద్ర ప్రభుత్వం నిధులతోనే జరిగిందని దళిత మోర్చా సీనియర్ నాయకులు ఆషప్ప,జిల్లా అధ్యక్షుడు బి.కృష్ణ అన్నారు. శనివారం నారాయణపేట పట్టణంలోని 9వ వార్డులో ఇంటింటికీ కేంద్ర ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ ప్రతి గ్రామానికి పట్టణానికి తాగునీరు ఇంటింటికీ మరుగుదొడ్లు, ఉచిత విద్య, 10లక్షల వరకు వైద్యం 5ఏళ్ల పాటు ఉచితంగా ప్రధాని నరేంద్రమోడీ అందిస్తున్నారని తెలిపారు. అలాగే అనేక ఏళ్లుగా వివాదం కొనసాగిన 370 ఆర్టికల్ రద్దు చేసి కాశ్మీర్‌కు విముక్తి కల్పించారని వందల ఏళ్ల పాటు అయోధ్య రాముడిని చూడాలన్న ప్రజల కలను రామమందిరం నిర్మించి సాకారం చేశారని అన్నారు. అలాగే రైతులకు, యువకులు, మహిళలకు అనేక పతకాలు అమలు చేశారని అలాంటి ప్రధాని నరేంద్ర మోడీనీ మళ్ళీ ప్రధాని నిచేసెందుకు అండగా నిల వాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు బిజెపి నాయకులు లింగరాజ్, బాబు, ప్రవీన్, సాయి, లక్ష్మణ, సుదర్శన్, ఆకాష్, భాస్కర్, ఓంకార్ పాల్గొన్నారు.



# మల్దకల్‌లో ధ్వజస్తంభ ప్రతిష్ట హెూమాలు ప్రారంభం

**మల్దకల్ ఏప్రిల్ 20 (జనంసాక్షి)**

మండల కేంద్రంలోని ఓబయ్య మనుమడు నాయికి మధు వ్యవసాయ పొలంలో నాలుగు శతాబ్దాలుగా పూజలు అందుకుంటున్న శరనోనిపల్లె శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం ధ్వజస్తంభ, నాగ ప్రతిష్టాపన హెూమాలు శనివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. సహస్రాధిక (1040) విగ్రహ ప్రతిష్టాపన చారి రమేషాచారి ఆధ్వర్యంలో వేద పండితులు ప్రసన్న చారి, ప్రాణేశ్, శేషదాసుల వంశస్థులు దీరేంద్ర దాస్,మధుసూదనాచారి, శ్రవణ్, హర్ష ఆధ్వర్యంలో శనివారం గణపతి పూజ దేవత ఆహ్వానం నవగ్రహ, పవమాన, వాస్తు హెూమాలు నిర్వహించారు.విగ్రహాల జలాధివాసం నిర్వహించి పూజలు చేశారు. మల్దకల్ గ్రామం మొదటిలో ఈ ప్రాంతంలోనే ఉండేదని ఇక్కడ బ్రాహ్మణ అగ్రహారం ఉండేదని అప్పట్లో శ్రీశేష దాసులు ఆంజనేయ స్వామి దగ్గర తపస్సు చేసినట్లు చరిత్ర చెబుతున్నది.ఆదివారం విగ్రహ పూజ, ధాన్యాధివాసం, సెయ్యాది వాసం,సోమవారం ఉదయం ధ్వజస్తంభ ప్రతిష్టా కార్యక్రమం జరుగుతాయని తెలిపారు. ప్రతిష్టకు భక్తులు హాజరై విజయవంతం చేయాలని రమేష్ ఆచారి అర్చకులు కోరారు.



# మండల విద్యాధికారి కొండారెడ్డికి ఘన సన్మానం

**మల్దకల్ ఏప్రిల్ 20 (జనం సాక్షి)**

మండల విద్యాధికారి కొండారెడ్డి పదవి విరమణ సందర్భంగా శనివారము శ్రీ సరస్వతి పాఠశాలలో ఏర్పాటుచేసిన కొండారెడ్డి దంపతులను మండల ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి కొండారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు, ప్రైవేట్ పాఠశాలలు రెండు కూడా రెండు కళ్ళలాంటివి అని విద్యను అందరికీ దేశాన్ని ప్రగతి పథంలో నడిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మల్దకల్ కాంప్లెక్స్ జిహెచ్ఎం సురేష్, అమరవాయి కాంప్లెక్స్ జిహెచ్ఎం నరేష్, జోగులాంబ గద్వాల్ ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ ట్రస్మ అధ్యక్షుడు బాబునాయుడు, మల్దకల్ మండల ప్రైవేట్ స్కూల్ అసోసియేషన్ కరస్పాండెంట్స్ మునెప్ప, ప్రేమ్ రాజ్, రాజశేఖర్, మల్దకల్, రవీందర్ రెడ్డి, థామస్, ప్రిన్సిపల్స్, గట్టు మండల ప్రవేట్ స్కూల్ కరస్పాండెంట్స్, ధరూర్ మండల కరస్పాండెంట్స్ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా ఓం పార్వతి పరమేశ్వర జాతర మహోత్సవం



**కృష్ణ ఏప్రిల్ 20 (జనం సాక్షి)**

మండలం చేగుంట గ్రామంలో వెలసిన ఓం పార్వతి పరమేశ్వర స్వామి పీఠాధిపతి క్షీర లింగేశ్వర స్వామివారి అధ్వర్యంలో శనివారం సాయంత్రం జాతర మహోత్సవం అంగరంగ వైభవంగా మహ రథోత్సవం జరిగింది. రథోత్సవాన్ని భక్తులు మధ్య లాగారు. పరిసర గ్రామాల ప్రజలు,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి రథోత్సవాన్ని తిలకించి దర్శించుకున్నారు.

## రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేసి తల్లి సోనియమ్మ రుణం తీర్చుకుందాం

మొదటి పేజీ తరువాయి..

చేసి తానే స్వయంగా లబ్దిదారులను అర్హులైన మరియు పార్టీలకు అతీతంగా ఎంపిక చేస్తానని తెలిపారు. మే 13 వ తారీకున జరిగి పార్లమెంట్ ఎన్నికలలో ఓటర్లు అందరూ కాంగ్రెస్ గుర్తు అయిన చేతి గుర్తు పైన ఓటు వేసి రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేయాలని తెలిపారు. తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియమ్మ యొక్క రుణం తీర్చుకోవడానికి రాహుల్ గాంధీని ప్రధానమంత్రిని చేయడం ఒక మంచి అవకాశం అని అన్నారు. బిజెపి ప్రభుత్వం పేదలకు అన్యాయం చేసిందని, లాభదాయకమైన ప్రభుత్వరంగ సంస్థలను ప్రైవేటు సంస్థకు అప్పగించిందని ఇది చేతకాని ప్రభుత్వం అని అన్నారు. కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి గ్రామంలో ఇంటింటికి వెళ్లి ప్రజల సమస్యలను తెలుసుకోవాలని ఎన్నికల తర్వాత ప్రజా సమస్యలను పరిష్కరిం చేటట్టుగా భరోసా ఇవ్వాలని తెలిపారు. మంత్రి జూపల్లి కృష్ణారావు మామిడి చెట్టు ఎక్కి ప్రసంగించడం కార్యకర్తల్లో జోష్ నింపారు. విజయం కోసం ప్రతి కార్యకర్త శ్రమించాలని విజ్ఞప్తి చేశారు.

## మెదక్ పార్లమెంట్ అభ్యర్థి వెంకట్రాంరెడ్డి గెలుపు ఖాయం

### బిఆర్ఎస్ మండల అధ్యక్షులు సయ్యద్ రహీమొద్దీన్

దౌల్తాబాద్ ఏప్రిల్ 20 (జనం సాక్షి)



కేంద్రంలోని బిజెపి రాష్ట్రంలో కాంగ్రెస్ సర్కార్, చేసింది ఏమి లేదని దౌల్తాబాద్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సయ్యద్ రహీమొద్దీన్ అన్నారు. కెసిఆర్ కుటుంబంపై కక్షపూరితంగా నమోదు చేసిన కేసులకు తగిన విధంగా బుద్ది చెప్తామని అన్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా రేవంత్ రెడ్డి అమలుకు సాధ్యం కానీ హామీలు గుప్పించి అధికారం చేపట్టగా, ఇప్పటికే వంద రోజులు దాటుతున్నా రైతుల రుణమాఫీ చేస్తానని ఇప్పటివరకు చేయకపోవడం సిగ్గుచేటు అని అన్నారు. అంతేకాకుండా కెసిఆర్ సంకల్ప బలం, మాజీ మంత్రి హరీష్ రావు కృషి, అప్పటి కలెక్టర్, ఇప్పటి బిఆర్ఎస్ అభ్యర్థి వెంకటరామిరెడ్డి చొరవ ఫలితంగానే మల్లన్న సాగర్, కొండ పోచమ్మ సాగర్, రంగనాయక సాగర్ నిర్మాణాలు పూర్తి చేసుకు న్నట్లు స్పష్టం చేశారు. నిస్వార్థంగా సేవలందించే మంచి మనస్త త్వం కలిగిన వెంకటరామిరెడ్డిని గెలిపించుకుంటే సమగ్రాభివృద్ధి సాధ్యపడుతుందని తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల్లో లబ్ది పొందేందుకే సీఎం రేవంత్ రెడ్డి పంట రుణమాఫీ ప్రకటించినట్లు ఎద్దేవా చేశారు. రైతులు, యువత, వృద్ధులు, వితంతు మహిళలకు ఇచ్చిన హామీలు అమలు చేయకపోవడంతో వారి ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. ధాన్యం కొనుగో లులో నిర్లక్ష్యం తగదని, రూ 500 బోనస్ వెంటనే ఇవ్వాలని, నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీకి రోజురోజుకు ఆదరణ పెరుగుతోందని అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో రాష్ట్రంలో పార్లమెంటు స్థానాలు దక్కించుకోవడం ఖాయమని అన్నారు.

## రేవంత్ నా భాగోతం ఏందో..నీ బాగోతం ఏందో

# పాలమూరు చౌరస్తాలో తేల్చుకుందాం

మొదటి పేజీ తరువాయి..

ఆమె రేవంత్ రెడ్డిపై ఫైర్ అయ్యారు. పండబెట్టి తొక్కి కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించుకుంటావా, సోయిలో ఉండి మాట్లాడుతున్నావా, నీ భాష, నీ మాట తీరు ముఖ్యమంత్రి కుర్చీకి అవమానకరమని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. నా గురించి, నా కుటుంబం గురించి, నరేంద్ర మోడీ గురించి మాట్లాడే అర్హత నీకు లేదు. ఓటుకు నోటు కేసులో అడ్డంగా దొరికిపోయిన దొంగవు నువ్వు, నీవు నీ స్థాయి ఏంటో చూసుకో బిడ్డ రేవంత్ ఖబర్దార్ నోరు అదుపులో పెట్టుకో అంటూ డీకే అరుణ ముఖ్యమంత్రిపై విరుచుకుపడ్డారు. ఒక ఆడ బిడ్డను ఓడించేందుకు రాక్షసులుగా, రాబందు లుగా ముప్పేట దాడి చేస్తున్నారనీ ఆమె ఆరోపించారు. ఒక మహిళను ఎదుర్కొనేందుకు రేవంత్ రెడ్డి ఇప్పటికే ఐదుసార్లు మహబూబ్నగర్ వచ్చారని అన్నా రు. ఒక పాలమూరు ఆడబిడ్డ ఈ ప్రాంత అభివృద్ధి కోసం కృషి చేస్తే అసూయ పడుతున్నారనీ, మహబూ బ్ నగర్ అభివృద్ధి కోసం రేవంత్ రెడ్డి ఏనాడైనా పోరాటం చేశారా అని ఆమె ప్రశ్నించారు. ప్రధాని మో డీని నోటికి వచ్చినట్లు మాట్లాడితే చూస్తూ ఊరుకు ంటాం అనుకున్నవా, మాకు సంస్కారం అడ్డొస్తుంది , మా పార్టీ క్రమశిక్షణ గల పార్టీ కాబట్టి మీలా మేము మాట్లాడలేం , దాన్ని ఆసరాగా తీసుకొని మీ ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే చూస్తూ ఊరుకోమని ఆమె హెచ్చరించారు. రైతులకు ఇచ్చిన హామీలను ఆగస్టు 15 లోపు నెరవేర్చకపోతే ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేస్తావా ? ఉమ్మడి పాలమూరు జిల్లాలో ఎంతమందికి ఆరోగ్య శ్రీ అందించారో లెక్కలు చెప్పా లని, కాంగ్రెస్ ఇచ్చిన హామీలన్నీ బోగస్ అని, జూటా మాటలు మాని ముఖ్యమంత్రి అయ్యాక రాష్ట్ర ప్రజలకు ఏం చేశావో చెప్పు, అవేమీ చెప్పకుండా ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా, మళ్ళీ ఎంపీ ఎన్నికల్లో మోస పూరిత మాటలు చెప్పి ప్రజలను మరోసారి మోసం చేసేందుకు వస్తున్నావా అంటూ ముఖ్యమ ంత్రిపై ఆమె మండిపడ్డారు. మహబూబ్ నగర్లో కాంగ్రెస్కు ఓటమిభయం పట్టుకుందనీ, అందుకే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలమూరులోనే రాజకీ యం చేస్తున్నాడ న్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిజెపి అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అక్రమార్కులను వదిలిపెట్టను

మొదటి పేజీ తరువాయి..

శనివారం ఎమ్మెల్యే మీడియాతో కలిసి వెంచర్ దగ్గరకు వెళ్లి క్షేత్రస్థాయిలో అక్కడ జరిగిన విషయాన్ని వివరించారు. ఇక్కడ ఏర్పాటు చేసిన వెంచర్ కు పర్మిషన్ ఎలా ఇచ్చారని, రోడ్డు ఎక్కడి నుంచి తీసుకున్నారని గిరిదారి వెంచర్ వాళ్ళు ఇచ్చారా ఈ విషయాలన్నీ ప్రజలకు వెల్లడించాలన్నారు. ఇదే విషయమై తాను అధికారంలోకి వచ్చాక మైనింగ్ ఏడికి , జిల్లా కలెక్టర్కు, రెవెన్యూ అధికారులకు తెలుపడంతో సుమారు ఐదున్నర కోట్ల రూపాయలు వెంచర్ నిర్వాహకులపై జరిమానా విధించారని చెప్పారు. అయితే మైనింగ్ ఏడి విచారణకు వచ్చి మూడు ఫీట్ల మట్టి పోసినందుకు 46లక్షల59వేల 68 రూపాయలు జరిమానా వేసి, అక్రమంగా వేసినందుకు 10 రెట్లు పెనాల్టీ తో కలిపి ఐదు కోట్ల 12 లక్షల 49వేల 748 రూపాయలు జరిమన వేసినట్లు చెప్పారు. ఇదిలా ఉండగా అదే మైనింగ్ ఏడి వరహరి ఇన్ఫ్రా డెవలపర్స్ రూపొందించిన నివేదిక ప్రకారం ప్రభుత్వానికి రావాల్సిన జరిమానా సొమ్ము సుమారు 5 కోట్ల పైచిలుకు డబ్బులను తాను జనగామ కు ట్రాన్స్ఫర్ అయ్యే రెండు రోజుల ముందు రద్దు చేస్తూన్నట్లు వెల్లడించారు. పోలేపల్లి లోను సర్వే నెంబర్ ఐదుల 510, 511, 512 భూదాన్ అసైన్డ్ భూములను కూడా గత జడ్చర్ల తాసిల్దార్ లక్ష్మీనారాయణ రిజిస్ట్రేషన్ చేశారని ఎమ్మెల్యే తెలిపారు. ఇదే విషయమై తాను ఎమ్మెల్యే అయ్యాక వినతి పత్రం అందజేయడంతో ప్రస్తుత తాసిల్దార్ కు ప్రభుత్వ భూమిని గుర్తించి బోర్డులు పాతాలని సూచించినట్లు తెలిపారు. అది ప్రభుత్వ భూమి కాబట్టి తానే తన మనుషులను పంపించి కడీలు తొలగింప చేసినట్లు తెలిపారు. సర్వేనెంబర్ 389లో భూదాన్ భూమి ఉంటే ప్రస్తుత జడ్చర్ల తాసిల్దార్ జనవరి 8న 2024లో రిజిస్ట్రేషన్ చేశారని తెలిపారు. ప్రజలకు ప్రతి విషయం తెలియాలనే ఉద్దేశంతోనే తాను వివరాలు వెల్లడిస్తున్నట్లు పేర్కొన్నారు. పోలేపల్లి లో ప్రభుత్వ భూమి అసైన్ ల్యాండ్స్ ఉన్నాయని తను ఇదే విషయం సీఎంకు కూడా చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు. ప్రభుత్వ భూమి అంతా సేకరించి పేదలకు ప్లాట్లు చేసి అందజేసే పైలెట్ ప్రాజెక్టు తీసుకొస్తామన్నారు. రెవెన్యూ,మైనింగ్,ఇరిగేషన్ అధికారులు తిరిగి ఇదే సర్వే నెంబర్లు సర్వే నిర్వహించి సరైన రిపోర్టు తయారు చేయాలని లేని పక్షంలో తాను జూన్ 4 తర్వాత ఇక్కడే సత్యాగ్రహ దీక్ష చేపట్టనున్నట్లు ఎమ్మెల్యే వెల్లడించారు. ఎమ్మెల్యే వెంబడి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మెదక్ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయం



### కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు పడాల రాములు

దౌల్తాబాద్ ఏప్రిల్ 20(జనం సాక్షి)

మెదక్ గడ్డపై కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరడం ఖాయమని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు పడాల రాములు అన్నారు. శనివారం కాంగ్రెస్ పార్టీ మెదక్ పార్లమెంటు ఎంపీ అభ్యర్థి నీలం మధు, సీఎం రేవంత్ రెడ్డితో కలిసి నామినేషన్ వేస్తున్న సందర్భంగా కాంగ్రెస్ పార్టీ దుబ్బాక నియోజకవర్గ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో దౌల్తాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు వాహనాల్లో భారీ సంఖ్యలో తరలి వెళ్లారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశంలోని ప్రజలంతా మార్పు కోరుకుంటున్నారని, దేశ ప్రజలంతా కాంగ్రెస్ వైపే చూస్తున్నారన్నారు. దేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. మెదక్ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీలం మధు భారీ మెజార్టీతో గెలవడం ఖాయమన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీల హామీలను కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు గడపగడపకు తీసుకెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి మాజీ సెక్రెటరీ కర్నాల శ్రీనివాసరావు, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు బందారులాలు, మండల పార్టీ ఉపాధ్యక్షులు మద్దెల స్వామి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సూరంపల్లి ప్రవీణ్ కుమార్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఆది వేణుగోపాల్, మల్లారెడ్డి, అబ్బ గౌని రాజ గౌడు, సంపత్ రెడ్డి, జంగం రాములు, లక్ష్మయ్య, సాయిలు, లక్ష్మణ్, మద్దెల మల్లేశం, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.



## రేవంత్ సభకు తరలిన కాంగ్రెస్ శ్రేణులు

శివ్వంపేట ఏప్రిల్ 20 (జనం సాక్షి):

మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధు నామినేషన్ సందర్భంగా ఏర్పాటుచేసిన ప్రచార సభకు సీఎం రేవంత్ రెడ్డి వస్తున్నారన్న విషయం తెలుసుకున్న మండల పరిధిలోని అన్ని గ్రామాల కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో దామినేషన్ కార్యక్రమా నికి తరలి వెళ్లారు. మండల పరిధిలోని పాంబం డ, ఉసిరిక పల్లి గ్రామాల నుంచి శివంపేట పిఏసిఎస్ వైస్ చైర్మన్ వేణుగోపాల్ రెడ్డి నాయక త్వంలో నీలం మధు నామినేషన్ కార్యక్రమానికి తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల్ ఉపాధ్యక్షులు నరసింహాచారి గ్రామ అధ్యక్షులు మైసయ్య యాదవ్, మాజీ సర్పంచ్ తలారి శివులు, నరసింహ గౌడ్, లక్ష్మణ్, బీసీ సెల్ ప్రెసిడెంట్ పెద్దవల్ల కృష్ణ, తూప్రాన్ వీరేష్, జావిద్, అక్కమొళ్ల యాదగిరి, వెంకటేష్, మాంక శేఖర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## దుబ్బాక నియోజకవర్గ బిఆర్ఎస్ బిసి సమన్వయకర్తగా రణం శ్రీనివాస్ గౌడ్

దౌల్తాబాద్ ఏప్రిల్ 20(జనం సాక్షి)

మెదక్ పార్లమెంటు ఎన్నికల సందర్భంగా దుబ్బాక నియోజకవర్గ బీసీ సమన్వయ కర్త గా సీనియర్ నాయకులు రణం శ్రీనివాస్ గౌడ్ను నియమించినట్లు జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి తెలిపారు. ఈసందర్భంగా రణం శ్రీనివాస్ గౌడ్ ను మాజీ మంత్రి తన్నీరు హరీశ్ రావు, కొత్త ప్రభాకర్ రెడ్డి లు సన్మానించారు.పార్టీ అభివృద్ధి కోసం పాటుపడాలని కోరారు . తనకు అవకాశం కల్పించిన మాజీ మంత్రి తన్నీరు హరీశ్ రావు, ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి లకు కృతజ్ఞతలు తెలిపారు.



# మహబూబ్ నగర్ జిల్లాలో త్వరలో కేసీఆర్ పర్యటన

## మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్

**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**

మహబూబ్ నగర్ జిల్లాలో త్వరలో బీఆర్ఎస్ పార్టీ అధినేత కెసిఆర్ పర్యటించనున్నారని, మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా పరిధిలో స్థానిక రైతులు, ప్రజలతో మాట్లాడటంతో పాటు రోడ్ షో లలో కెసిఆర్ పాల్గొంటారని మాజీ మంత్రి వి. శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. శనివారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని న్యూటౌన్‌లోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పార్టీ కార్యకర్తల సన్నాహక సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలలో విశ్వాసం కోల్పోయిందనీ, అమలుకు సాధ్యం కానీ హామీలు ఇవ్వడంతో పాటు తప్పుడు ప్రచారంతో ఎన్నికల్లో గెలిచారనీ, అధికారంలోకి వచ్చాక హామీలను నెరవేర్చకుండా ప్రతిపక్షాలపై లేనిపోని ఆరోపణలు చేస్తూ కాలయాపన చేస్తున్నారని ఆయన విమర్శించారు . పెన్షన్ ఇవ్వలేదని వృద్దులు, రైతు బంధు , రుణమాఫీ చేయలేదని రైతులు, ఉద్యోగాలు ఇవ్వలేదని యువత ఇలా అన్ని వర్గాలు ప్రభుత్వం పై ఆగ్రహంగా ఉన్నారని ఆయన అన్నారు.




శాసన సభ ఎన్నికల్లో బీజేపీ, కాంగ్రెస్ ఏకం అయి బీఆర్ఎస్ అభ్యర్థులను ఓడించేందుకు ప్రయత్నించారనీ, ఇవన్నీ గమనించిన ప్రజలు పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ కు పట్టం కట్టేందుకు సిద్దంగా ఉన్నారనీ, రాబోయే మున్సిపల్, స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అత్యధిక స్థానాల్లో విజయం సాధిస్తుందన్నారు. పార్టీ మారిన వారి గురించి ఆలోచించవలసిన అవసరం లేదని, ప్రస్తుతం పార్టీ కోసం పనిచేసిన వారికి భవిష్యత్తులో పదవులు దక్కుతాయన్నారు. మండలాలు, వార్డుల వారీగా, గ్రామాల వారీగా కమిటీలు వేసి పార్టీ బలోపేతానికి కృషి చేయనున్నట్లు ఆయన తెలిపారు. అనంతరం మాజీ మంత్రి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఎన్నికల్లో అబద్దాలు చెప్పి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందన్నారు . వంద రోజుల్లో హామీలు అన్ని అమలు చేస్తామని చెప్పి కాంగ్రెస్ మాట తప్పిందన్నారు. కాంగ్రెస్ పార్టీ పై ప్రజల్లో వ్యతిరేకత వచ్చిందని , పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు విజయం హాయ్ మని ఆయన ధీమ వ్యక్తం చేశారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి మాట్లాడుతూ 2 లక్షల రుణ మాఫీ చేస్తామని ఏడ చెప్పలేదని ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క అనడం చూస్తుంటే ప్రభుత్వానికి రైతుల పట్ల ఎంత చిత్తశుద్ది ఉందో అర్థమవుతుందన్నారు. ఒకరికి ఒకరు అవగాహన లేకుండా మాట్లాడుతూ ప్రజలని మోసం చేస్తున్నారన్నారు. ఈ సమావేశం లో మాజీ మున్సిపల్ చైర్మన్ నర్సింహులు, ముడా మాజీ చైర్మన్ గంజి వెంకన్న, డీసీసీబీ వైస్ చైర్మన్ వెంకటయ్య, పార్టీ పట్టణ అధ్యక్షులు శివరాజ్, మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రెహమాన్, సీనియర్ నాయకులు గోపాల్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



## నీలం మధు నామినేషన్‌కి భారీగా తరలిన మండల కాంగ్రెస్ నాయకులు

సదాశివపేట ఏప్రిల్ 20 (జనం సాక్షి):

సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణ మరియు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గడీల రామ్ రెడ్డి ఆధ్వర్యంలో మెదక్ పార్లమెంటరీ అభ్యర్థి నీలం మధు నామినేషన్ కార్యక్రమానికి కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు మునిపల్లి సత్యనారాయణ, మండల అధ్యక్షుడు సిద్దన్న, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కంది కృష్ణ, మున్సిపల్ కౌన్సిలరులు పట్లూరు నాగరాజ్ గౌడ్, గుండు రవి, ప్రసన్న లక్ష్మి శంకర్ గౌడ్, ఎంపీటీసీ లు మమత, శ్రీనివాస్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ చిరు, విష్ణువర్ధన్ రెడ్డి, పట్నం సుభాష్, రైపడ్ రమేష్, మామిడి రాజు, విఠల్, మైనారిటీ సెల్ అధ్యక్షుడు చోటు, మాజీ సర్పంచ్ మధు, భూపాల్ రెడ్డి, మగ్దూం పటేల్, ఆశిరెడ్డి ,చింటూ గౌడ్, ఏసు, బలరాం శ్రీనివాస్, పట్టణ మండల నాయకులు కార్యకర్తలు తరలి వెళ్లారు.




## గురుకుల ఫలితాల్లో వివేకానంద విద్యాలయం హవ

**దౌల్తాబాద్ ఏప్రిల్ 20(జనం సాక్షి)**

తెలంగాణ ప్రభుత్వం ఐదవ తరగతి చదివేందుకు నాలుగో తరగతి విద్యార్థులకు రాత పరీక్షలను నిర్వహించిన విషయం మనందరికీ తెలిసిందే కాగా మండల కేంద్రమైన దౌల్తాబాద్‌లోని వివేకానంద విద్యాలయం నుండి పదిమంది విద్యార్థిని,విద్యార్థులు ఎంపికావడం సంతోషకరంగా ఉందని పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు పురుషోత్తం అన్నారు. శనివారం స్థానిక విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గురుకులాల్లో చేరేందుకు మా పాఠశాల నుంచి సిద్దిపేట జిల్లాలోని పలు గురుకుల విద్యాలయాల్లో సీట్లను సాధించిన మా విద్యార్థిని,విద్యార్థులకు అభినందనలు తెలిపారు. కర్ల నవదీప్ మాత్మ జ్యోతిరావు పూలే సాంఘిక సంక్షేమ వెనుకబడి గురుకుల పాఠశాల దౌల్తాబాద్2. వనం నిఖిల్ కుమార్, 3 సున్నపు అభినవ్ హబ్సీపూర్, విస్పావత్ బాల్ సింగ్ మహాత్మ జ్యోతిరావు పూలే సాంఘిక సంక్షేమ వెనుకబడిన గురుకుల పాఠశాల దౌల్తాబాద్, మహమ్మద్ ఐషా, మధు శ్రీ మాత్మ జ్యోతిరావు పూలే సంక్షేమ వెనుకబడిన బాలికల గురుకుల పాఠశాల దుబ్బాక (మొండి చింత) , నిచిత సిద్దిపేట, డి సౌమ్య వర్గల్, జె రజిత సిద్దిపేట, ఎల్ కావ్య మాత్మ జ్యోతిరావు పూలే సంక్షేమ వెనుకబడిన గురుకుల పాఠశాల విజయం సాధించిన విద్యార్థిని విద్యార్థులకు అభినందనలు తెలిపారు.



## నామినేషన్ దాఖలు చేసిన గాలి

**సంగారెడ్డిప్రతినిధి, ఏప్రిల్ 20(జనం సాక్షి)**

జహీరాబాద్ పార్లమెంట్ స్థానం నుంచి బీఆర్ఎస్ అభ్యర్థిగా గాలి అనిల్ కుమార్ తన నామినేషన్ జిల్లా ఎన్నికల అధికారి వల్లూరు క్రాంతికి శనివారం సమర్పించారు. ఆయన మాట్లాడుతూ తాను జహీరాబాద్ పార్లమెంట్ నుంచి విజయం సాధించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి, జెడ్పీ చైర్మన్ మంజుశ్రీ, నాయకులు పాల్గొన్నారు.

# ఆంజనేయ స్వామి దేవాలయంలో వైభవంగా ప్రారంభమైన ప్రతిష్ట మహోత్సవాలు

**సదాశివపేట ఏప్రిల్ 20 (జనం సాక్షి):**

సదాశివపేట మండలంలోని ఆత్మకూర్ గ్రామంలో గల ఆంజనేయ స్వామి దేవాలయంలో శ్రీ శివ, నందీశ్వర ,నవగ్రహ సహిత శ్రీ ఆంజనేయస్వామి, ధ్వజ, శికర ప్రతిష్ట మహోత్సవాలు శనివారం అంగరంగ వైభవంగా ప్రారంభమైనాయి. మాధవానంద సరస్వతి తోగుట ఆశీస్సులతో... రాజయోగి వెంకటస్వామి రుస్తుంపేట ,బసవలింగ అవధూత మహారాజ్ మల్లన్న గట్టు స్వాములు ముఖ్య అతిథిలుగా హాజరై మహోత్సవ కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఈనెల 20నుండి 22 వ తేదీ వరకు ప్రత్యేక పూజా కార్యక్రమలు ఏర్పాటు చేశారు. శనివారం గణపతిపూజ, పుణ్యా వచనం, రక్షాబంధనం, రుత్విక్ వర్ణం ,అఖండ దీపా స్థాపన ,ధ్వజారోహణం, దేవతా ఆవాహనం ,గణపతి హోమము వంటి ప్రత్యేక పూజ కార్యక్రమాలు ఆలయ కమిటీ, స్థానిక పురోహితుల ఆధ్వర్యంలో వేద పండితులు మంత్రోచ్చారణలతో ఘనంగా నిర్వహించారు. అనంతరం జలాధివాసము ,తీర్థ ప్రసాదములు, అన్న ప్రసాద వితరణ కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. 21 న గురువందనం, దేవత పూజలు, ప్రతిష్టహోమాలు, ధాన్యాదివాసము, ఫలపుష్పాదివాసము, శయ్యాదివాసము, 22 న ఆవహిత దేవత పూజ, హోమాలు, గర్తన్యాసం, యంత్ర ప్రతిష్ట విగ్రహ ప్రతిష్ట, బలిహరణం, మహా పూర్ణ హూతి, మహదాశీర్వచనం, తీర్థప్రసాద వితరణ తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నారు. కావున పట్టణంలోని, మండల భక్తులందరూ అధిక సంఖ్యలో హాజరై ఆంజనేయ స్వామి కృపకు పాత్రులు కాగలరని ఆలయ కమిటీ ఈ సందర్భంగా కోరారు.





## బస్వాపూర్ గ్రామంలో పిడుగుపాటుతో ఆవు మృతి

**కోహెడ ఏప్రిల్ 20 (జనం సాక్షి):**

కుటుంబానికి జీవనాధారమైన పాడి ఆవు చనిపోగా మమ్ముల్ని ప్రభుత్వం ఆదుకోవాలని భాధిత ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు. మండలంలోని బస్వాపూర్ గ్రామంలో శనివారం 8 గంటల ప్రాంతంలో ఉరుముల మెరుపులతో కూడిన వర్షానికి పిడుగు పడగ పాడి ఆవు చనిపోవడం జరిగింది. చెందిన కొక్కుల సత్తయ్య మాట్లాడుతూ ఆవు సుమారు 70,000 వేయిల రూపాయలు ఉంటుందని తన కుటుంబ పోషకు పెద్ద దిక్కైనటువంటి ఆవు మృతి పట్ల రైతు కన్నీరు పెట్టుకున్నాడు.వెంటనే రైతును ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు, కుటుంబ సభ్యులు వేడుకుంటున్నారు.

## తాటికుంటలో అంగన్వాడీ కేంద్రంలో వార్షిక సమావేశం

**మల్దకల్ ఏప్రిల్ 20 (జనం సాక్షి)**

జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల పరిధిలోని తాటికుంట గ్రామంలో వార్షిక సమావేశం నిర్వహించారు. అంగన్‌వాడీ కేంద్రాలకు చెందిన చిన్నారులు నేర్చుకున్న ఆటపాటలు, సాంస్కృతిక ప్రదర్శనలు, వివిధ కార్యక్రమాల్లో తమ ప్రతిభను ప్రదర్శించారు. స్కూల్ హెడ్మాస్టర్ లక్ష్మీనారాయణ మహిళా భివృద్ధి, శిశు సంక్షేమశాఖ సూపర్వైజర్ నాగరాణి కార్యక్రమాన్ని ప్రారంభించారు. విద్యార్థులు దేశభక్తి గీతాలు, జానపద నృత్యాలు, తల్లిదండ్రుల పట్ల క్రమశిక్షణ, సంప్రదాయాలను తెలిపే సాంస్కృతిక ప్రదర్శనలు ప్రీ స్కూల్ ద్వారా తమ టీచర్స్ చే నేర్చుకున్న ఆటలు,పాటలు, పాఠాలు తమ టీచర్స్, తల్లిదండ్రుల ముందు ప్రదర్శించారు. మహిళా భివృద్ధి, శిశు సంక్షేమ శాఖ అధికారులు, అంగన్వాడి టీచర్లు చిన్నారులకు గ్రాడ్యుయేషన్ డే నిర్వహించారు. ప్రీస్కూల్ శిక్షణ సర్టిఫికెట్స్, డ్రెస్ కోడ్ వేషధారణలో ఉన్న చిన్నారులు అందరినీ ఆకట్టుకున్నారు. సూపర్వైజర్ నాగరాణి మాట్లాడుతూ అన్ని అంగన్‌వాడీ కేంద్రాల్లో పౌష్టికాహారం అందజేస్తున్నామని, గ్రామంలో ఎంతోమంది చిన్నారులు అంగన్‌వాడీ పాఠశాలల్లో చదువుతున్నారని, అంగన్వాడి టీచర్లు ఆయాలు ఎంతో చక్కగా వారికి అప్పజెప్పిన పనులు సక్రమంగా నిర్వహిస్తున్నారని సూపర్వైజర్ నాగరాణి తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు మంజుల, ఆలియాఖాత్, లక్ష్మి, ఆయాలు అఫ్రిన భేగం, అనంతమ్మ పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.